

# నవభూమి

## హైదరాబాద్

13 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:10

www.epaper.navabhoomi.in




## ఓబీసీ బిల్లు ఆమోదానికి

# రాజకీయ పార్టీలను ఏకం చేస్తాం

❑ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి–** ఓ బి సి లకు 42 శాతం కోటాను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది వెనుకబడిన వర్గాల దశాబ్దాల పాత కలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. అసెంబ్లీలో ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్ బిల్లును అవలంబిస్తుంది పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుంది. మార్చి మొదటి వారంలో ఓబిసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో అవలంబిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఒక ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా జాతీయ నాయకులను కలుస్తారు. జాతీయ స్థాయిలో బిసి కోటాను అందించాలని ప్రతినిధి బృందం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తుంది. మేము దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతును కూడా కోరుకుంటాము పార్లమెంటులో ఓ బి సిబిల్లును ఆమోదించడానికి వారిని ఏకం చేస్తాము. ఫిబ్రవరి 16 ఫిబ్రవరి 28 మధ్య జరిగే కుల సర్వేలో తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేయడానికి మిగిలిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం మరో అవకాశాన్ని అందిస్తుంది. మిగిలిపోయిన కుటుంబాలు తమ వివరాలను టోల్ ఫ్రీ నంబర్, ఆన్‌లైన్ మరియు ఎండిఓ కార్యాలయాలలో అప్‌లోడ్ చేయవచ్చు. జాతీయ స్థాయిలో ఇంత పెద్ద వ్యాయామం నిలిపివేయాలని కుల జనాభా లెక్కల పునరుజ్జీవనం కోసం కొన్ని దళాలు డిమాండ్ చేస్తున్నాయి రాజకీయ పార్టీలు, పౌర సంస్థలు మరియు మేధావులకు విజ్ఞప్తులు బిసిఎస్ యొక్క దశాబ్దాల నాటి కలను నెరవేర్చడానికి ప్రజల ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాయి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కా మల్లు మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్య, రాజకీయాలు ఆర్థిక రంగాలలో ఓబిసిలకు 42 శాతం రిజర్

**తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

# హైదరాబాద్‌లో హై టెన్షన్


**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి–** టప్పుచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది. అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు. ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఫీజు కట్టాలంటూ

# ప్రిన్సిపల్ నిలదీత

- నలుగురిలో అడిగారని.. ఇంట్లో ఉరివేసుకొని బాలిక ఆత్మహత్య
- మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలో ఈ ఘటన
- కన్నీరు మున్నీరైన దంపతులు..పోలీసులకు ఫిర్యాదు
- ప్రిన్సిపల్ రమాదేవిపై పోలీసులు కేసు నమోదు

2



**మేడ్చల్–నవభూమిబ్యూరో**

ఫీజు ఎప్పుడు కడతారు? అంటూ తనను ప్రిన్సిపల్, స్కూల్లో అందరి ముందు నిల్చోబెట్టి అడగడాన్ని ఆ బాలిక తీవ్ర అవమానకరంగా భావించింది. బడికి వెళ్లలేక కొన్నిరోజులుగా ఇంట్లోనే ఉంటున్న ఆ విద్యార్థిని ఆ మనోవేదనతోనే తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలో ఈ ఘటన జరిగింది. పదహారేళ్లకే నూరేళ్లు నిండిన బిడ్డ మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవ్వరివల్లా కావడం లేదు. తమ బిడ్డను పాఠశాల ప్రిన్సిపలే పొట్టనబెట్టుకున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తల్లిదండ్రులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన వెంకటేశ్వర రావు, కమల దంపతులకు విక్రమ్, అఖిల (16) సంతానం. వెంకటేశ్వర రావు కుటుంబం మేడ్చల్‌లో స్థిరపడింది. విక్రమ్, అఖిల దగ్గర్లోని ఓ కార్పొరేట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నారు. ఈ పిల్లల స్కూలు ఫీజు కలిపి మొత్తం రూ.90వేలు కాగా, రూ.10వేలు మాత్రమే తల్లిదండ్రులు కట్టారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో పూర్తిస్థాయిలో ఫీజుల వసూలు కోసం ఇటీవల యాజమాన్యం పేరెంట్స్ మీటింగ్‌ను పెట్టింది. దీనికి వెంకటేశ్వర్ రావు, కమల హాజరవ్వలేదు.

అయితే మీటింగ్‌కు వచ్చిన ఇతర విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ఫీజు బకాయిల విషయమై విక్రమ్, అఖిలను మహిళా ప్రిన్సిపల్ ప్రశ్నించారు. ఆమె తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైన విక్రమ్, అఖిల.. అప్పటి నుంచి వారం రోజులుగా బడికి వెళ్లడం లేదు. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు చెప్పడంతో అఖిల తన గదిలోకి వెళ్లి తలుపులు బిగించుకొని.. లోపల సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. ఎంతసేపటికీ బిడ్డ గదిలోంచి బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులు తలుపులు బద్దలు కొట్టి చూడగా అఖిల ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. అపస్మారక స్థితిలో ఉన్న బాలికను తొలుత ఓ ప్రైవేటు ఆస్పత్రికి.. అక్కడి నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న అఖిల బుధవారం సాయంత్రం మృతి చెందింది. **మిగతా 2లో**

# సిటీలోకి వచ్చేది లేదు

## ప్యాసింజర్లకు ప్రైవేట్ ట్రావెల్స్ షాక్



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి–** నగరంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఆర్టీయే అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో వనస్థలిపురం వద్ద బస్సులను ప్రైవేట్ ట్రావెల్స్ నిలిపివేశారు. ఆర్టీఏ దాడులు పూర్తి అయ్యే వరకు నగరంలోకి బస్సులు తీసుకువెళ్లేది లేదని డ్రైవర్లు చెబుతున్నారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ కాల్ సెంటర్లకు ఫోన్ చేస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారంటూ ప్రయాణీకులు వాపోయారు. గత 20 రోజుల నుంచి ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తెలంగాణ ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీయే అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు దాడులకు భయపడి వనస్థలిపురం వద్దే బస్సులను నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు దాదాపు 4, 5 గంటలు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీవో అధికారులు సోదాలు పూర్తి అయ్యే వరకు సిటీలోకి బస్సును తీసుకువెళ్లమని ఆరంజ్ ట్రావెల్స్‌కు చెందిన డ్రైవర్ బస్సును వనస్థలిపురం వద్ద నిలిపివేశాడు. దీంతో ప్రయాణీకులు ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అంటే ఆ బస్సులు ఫిట్‌నెస్ లేకపోవడం, సరైన పత్రాలు లేకుండా బస్సు నడుపుతున్నారు.

# శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ

### ప్రత్యేక పూజలు పాల్గొన్న దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం శివ మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికె రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు కట్టాలంటూ ప్రిన్సిపల్ నిలదీత



**(1వపేజీ తరువాయి)** అఖిల ఆత్మహత్యకు పాఠశాల ప్రిన్సిపలే కారణం అని తల్లి కమల ఆరోపించింది. అదేరోజు పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీసింది. ఫీజులు చెల్లించకుంటే తల్లిదండ్రులను పిలిపించి అడగాలే తప్ప.. అందరి ముందు బాలికను నిల్చోబెట్టి అవమానిస్తారా? అని ఆవేదనతో ప్రశ్నించింది. కాగా, ప్రిన్సిపల్ రమాదేవిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మేడ్చల్ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల లో 10వ తరగతి విద్యార్థిని అఖిల మంగళవారం ఇంట్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడింది..విద్యార్థిని తల్లి కమల నేడు ఉదయం పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీసింది. విద్యార్థిని తల్లి మాట్లాడుతూ.. తమ ఇద్దరి పిల్లలని ఫీజు విషయంలో పాఠశాల యాజమాన్యం ఒత్తిడికి గురి చేయడంతోనే తన కూతురు ఉరి వేసుకుందని వాపోయింది.. గతంలో తన కొడుకును పాఠశాల యాజమాన్యం ఇబ్బందికి గురి చేసిందని చెప్పింది. తమకు న్యాయం చేయాలని అఖిల తల్లి కమల మీడియాను వేడుకుంది.. మీడియా కథనాలతో శ్రీ చైతన్య పాఠశాల ఫోర్త్ ఎస్టేట్‌ను మేనేజ్ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆంధ్రకు కేటాయించిన తెలంగాణ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరిన తరుణం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర విభజన సమయంలో కమల్నాథన్ కమిటీ సూచనల మేరకు కొంతమంది తెలంగాణ ఉద్యోగులు ఆంధ్ర కు కేటాయించడం జరిగింది. దశాబ్ద కాలం నుండి అక్కడే పని చేస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ ఉద్యోగాలు నిర్వహించడం జరిగింది గత ప్రభుత్వం పట్టించుకోకపోయినా, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వారి మంత్రిమండలి ప్రత్యేక శ్రద్ధ వహించి తీసుకురావడం జరిగిందని తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీష్ పేర్కొనడం జరిగింది అలాగే ముఖ్యమంత్రి కి వారి మంత్రిమండలికి టీఎన్జీవో కేంద్ర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి చొరవ ఎంతైనా ఉందని శ్లాఘించారు..కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ముజీబ్ ప్రత్యేక చొరవ, సహా అధ్యక్షులు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లు కృషి ..అలాగే నగర శాఖ అధ్యక్షులు శ్రీ కె.శ్రీకాంత్ గారి నిరంతర ప్రయత్నం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు %+ూ వీం చీశీ%.18 (ఆర్థిక శాఖ) తేదీ.12.02.2025 ద్వారా రిపోర్ట్ చేసిన ఉద్యోగులకు పోస్టింగ్స్

# సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** హైదర్ నగర్ విలేజ్ లో సాదా కృష్ణ, సాదా రంజిత్ లు కలిసి సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ను ఏర్పాటు చేశారు. బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సుదర్శన్, సాదా దానయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్‌ను ప్రక్షాళన చేయాలి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు జేయన్టీయూ హెచ్ జేఏసీ నేతల వినతి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ను ప్రక్షాళన చేయాలని జేయన్టీయూ హెచ్ జేఏసీ నేతలు బుధవారం తెలంగాణ పర్యావరణ, ఫారెస్ట్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలో ఇప్పటికి ఆంధ్ర ఉద్యోగుల ఆధిపత్యం కొనసాగుతుందన్నారు. ఏడేళ్ళుగా ప్రాజెక్టులకు శాస్త్రీయ సలహా కమిటీ లేదని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో కీలక స్థానాలలో ఉన్నోళ్ళు రిటైర్ అయ్యాక అవే పోస్టుల్లో ఉండి లక్షల్లో జీతాలు ప్రమోషన్లో పొందుతూ ఆ సంస్థను రిటైర్మెంట్ ఉద్యోగులకు జల్సా ప్రదేశంగా మార్చారన్నారు. సంస్థ వెబ్సైటును ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యడం లేదని తెలిపారు. సంస్థలో జరిగే అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన పై అధికారుల నుంచి వచ్చిన సిఫార్సులను సైతం లెక్క చేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగులకు సంబంధించి నోటిఫికెషన్స్ వెయ్యడం, దరఖాస్తు దారులకు ఎలాంటి సమాచారం లేకుండా రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులను ప్రాంతీయ బేదంతో మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. స్వయంగా పర్యటించి ప్రత్యేక దృష్టి పెడితే పూర్తి స్థాయిలో సమస్యలన్నీ సమూలంగా పరిష్కారమవుతాయని ఆమెకు విన్నవించారు. సంబంధిత మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించి అతిత్వరలో తానే స్వయంగా పర్యటించి మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేయన్టీయు హెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి, సలహాదారులు రాజన్న, డాక్టర్ శ్రీకాంత్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు పి. సుకుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అశాస్త్రీయంగా కులగణన



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** కులగణన సర్వే అశాస్త్రీయంగా జరిగిందని, తప్పులతడకగా ఉందని తమ పార్టీ లెక్కలతో సహా నిరూపించడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి రీసర్వేకు అంగీకరించడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.ఈసారైనా ఎన్యూమరేట్స్ ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని, వాటన్నింటిని క్రోడీకరించి సరైన లెక్కలు వెల్లడించాలని ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఓబీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ కల్పించడంతో పాటు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నదని.. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఈమేరకు మహానేత కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.బీఆర్ఎస్ చేసిన తీర్మానానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లి చట్టసభల్లో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 రిజర్వేషన్స్ బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఎంపీ వద్దిరాజు కోరారు.అలాగే,ఓబీసీల సమగ్రాభివృద్ధికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేయాలని సలహానిచ్చారు.మంత్రిమండలిలో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలలో నాలుగింటిని బీసీలకిచ్చి ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.

# సెబీకి ముసాయిదా ఐపీవో పత్రాలు దాఖలు చేసిన అడ్వాన్స్డ్ సిస్-టెక్

**హైదరాబాద్ 12 ఫిబ్రవరి ( నవభూమి):** అడ్వాన్స్‌డ్ సిస్-టెక్ లిమిటెడ్ ( అడ్వాన్స్డ్ సిస్- టెక్ లిమిటెడ్) తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించిన ముసాయిదా పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) ప్రకారం రూ. 115 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రస్తుత ప్రమోటర్లు 15.27 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ప్రమోటర్లయిన ముకేష్ ఆర్ కపాడియా ( ముఖేష్ ఆర్ కపాడియా ) మరియు ఉమేద్ అమర్‌చంద్ ఫిఫాద్రా ( ఉమేద్ అమర్చంద్ ఫిఫాద్ర ) చెరి 7.64 లక్షల షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 82.57 శాతం వాటాలు ఉన్నాయి. తాజాగా షేర్ల జారీ ద్వారా సమీకరించే నిధులను పెట్టుబడి వ్యయాలు, దీర్ఘకాలిక నిర్వహణ మూలధనం, కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. చమురు మరియు గ్యాస్ టెర్మినల్స్ కోసం అధునాతన ఆటోమేటెడ్ మీటరింగ్ సిస్టంలు సహా ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సొల్యూషన్స్‌పై కంపెనీ ప్రధానంగా దృష్టి పెడుతోంది. 2024 సెప్టెంబర్ 30 నాటికి దేశ, విదేశాల్లో 200 పైచిలుకు ఇన్‌స్టాలేషన్లు చేసింది. ఇంగా వెంచర్స్ ( ఇంగా వెంచర్స్), సొవిలో క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

## కెసిఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కర్నె అరవింద్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను ఆ పార్టీ అధికార ప్రతినిధి కర్నె అరవింద్ ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిస్థితులను మాజీ సీఎం కేసీఆర్ కర్నె అరవింద్ ను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పటిష్టత కోసం పాటుపడాలని సూచించినట్లు అరవింద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చినట్లు చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కర్నె రాహుల్ ఉన్నారు.

## నిజాంపేట్ మధురనగర్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,00,000/- విరాళం



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా శ్రీ పల్లెంపాటి నవీన్ రుద్ర కన్స్ట్రక్షన్స్ ప్రగతినగర్ రూ.1,00,000/-ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రెడ్డి, పి.రాంబాబు , సిహెచ్ లింగయ్య ,మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గార్లకు అందజేశారు.వారికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలనిజాంపేట్ మధురనగర్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళంకుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా తెలంగాణ కబడ్డీ నూతన అధ్యక్షుడు, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు, పి.రాంబాబు, సిహెచ్ లింగయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు గార్లకు అందజేశారు. వారికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాల

## కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా దుండిగళ్ళ దుర్గాప్రసాద్ గౌడ్

**కీసర,ఫిబ్రవరి12,(నవభూమి న్యూస్):** కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ నూతన ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుండిగళ్ళ దుర్గాప్రసాద్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమం

- తల్లిదండ్రుల దీవెనలే పిల్లలకు శ్రీరామ రక్ష
- పూజలు నిర్వహించిన సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం, యువ సేవా సంఘ్


**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** జన్మనిచ్చిన తల్లిదండ్రుల దీవెనలు పిల్లలకు శ్రీరామ రక్ష అని సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం మరియు యువ సేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం, బాచుపల్లి, మల్లంపేట, మియాపూర్, ఆర్.సి. పురం మరియు చుట్టుపక్కల ప్రాంతాల పాఠశాలల నుండి వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులను వారివారి పిల్లలు పూజించి, వారికి ప్రదక్షిణలు చేసి, వారి ఆశీర్వాదాలను తీసుకొని ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోవద్దని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 14కి ముందు 2025 జనవరి మరియు ఫిబ్రవరిలో భారతదేశంలోని వేలాది పాఠశాలల్లో నిర్వహించబడింది. కాగా ఫిబ్రవరి 11న రాత్రి సమయంలో బొల్లారంలోని శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 32 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుమారు 4000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు పిల్లలు హాజరయ్యారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంతో అభినందించారు.

సానుకూలతతో నిండిన ఈ అద్భుతమైన కార్యక్రమంలో పిల్లలు సమిష్టిగా వేలాది మంది తల్లిదండ్రులను పూజించి, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, 'మీ తల్లిదండ్రులను మర్చిపోవద్దు' మరియు 'మాత్ పితా గురు ప్రభు చార్నోన్




మే ప్రణవత్ భారం బార్' వంటి భజనలు ప్రదర్శించబడినప్పుడు, కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు తీవ్రంగా ఏడ్వడం ప్రారంభించారు మరియు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ దృశ్యం కనిపించింది. పిల్లలందరూ తమ తల్లిదండ్రుల పాదాలకు తల వంచి, వారిని గొప్పతనానికి నడిపించే మరియు జీవితంలో విజయ శిఖరాన్ని తాకే వారి సూచనలన్నింటినీ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 2007 సంవత్సరంలో సంత్ శ్రీ ఆశారాంజీ బాపు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న తల్లిదండ్రుల పూజా దినోత్సవాన్ని జరుపుకుంటామని సంకల్పం చేశారు. గత 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరంతరంగా నిర్వహించబడుతోందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి. చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కొత్వాల్ ఆనంద్ కృష్ణ రెడ్డి,కొత్వాల్ రాజి రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వాగ్దేవి పాఠశాలల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, కార్యక్రమ నిర్వాహకులు శరత్ పోతుల, అశ్విన్ పతంగ్, ఆశీస్ అగర్వాల్, విజయ్ పారిక్, మాలతి, డా.వికాస్ శర్మ , మనోజ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.










## చిలుకూరు అర్చకులు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్
- అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి):** చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు సీపీ రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య అని దాడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడిన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం బర్రె రాజకుమార్ మాట్లాడుతూ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందని చెప్పారు. ఉన్నతస్థాయి పదవులను వదులుకొని సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని అన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని చెప్పారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి దురదృష్టకరమని అన్నారు. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక



దిశానిర్దేశం చేస్తున్న ఆయన దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారన్నారు. ఈ దాడిని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. ప్రభుత్వం నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల జగన్ మోహన్, మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు, జోర్క ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు తొలగించిన, ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: జీడిమెట్ల సీఐ మల్లేష్‌ని కోరిన బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో శ్రీశ్రీ శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి తల్లి 20 వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ బ్యానర్లను కాలనీ ఎంట్రన్స్ లో తొమ్మిదో తారీఖు ఆదివారం రోజున 11:30 అర్ధరాత్రి నుంచి 12 గంటల మధ్యలో ఆటోలలో వచ్చి చాకులతో బ్లేడ్లతో ఇష్టానుసారంగా ఫ్లెక్సీలను కోసి పారేశారు. ఇది మొదటిసారి కాకుండా గతంలో పలుమార్లు ఇదే బ్యాచ్ బ్యానర్లను కోసిన సంగతి కూడా జీడిమెట్ల సీఐ మల్లేష్ కి కలిసి నాయకులు నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పివి భాస్కర్ రెడ్డి, ఎస్సార్ నాయక్ నగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు పోసిన వారిని అలాగే ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని మరోసారి ఏ పార్టీ ఫ్లెక్సీలు కూడా వారు చెయ్యి వేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల సిఐని కోరారు. స్పందించిన జీడిమెట్ల సీఐ మల్లేష్ మాట్లాడుతూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. చైర్మన్ నారాయణ శర్మ తదితరులచే ప్రమాణస్వీకారం చేయించిన మహేందర్ రెడ్డి. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్.

# కుత్బుల్లాపూర్ చింతల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని చింతల్ ఆర్యవైశ్య సంఘం నూతనకార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరంనూతన అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నూతన కార్యవర్గం ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గం లో అన్ని సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా,ఉపాధ్యక్షులు జూలూరి వీరేందర్ గుప్తా,గోపరపు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్తా,కోశాధికారి ఇల్లందుల కృష్ణకుమార్ గుప్తా,సలహాదారులు శివశంకర్ గుప్తా, నారాయణ ప్రసాద్,సత్య ప్రసాద్,సిద్ధి రాములు, భద్రయ్య, రాజయ్య, విజయ్ కుమార్ నాంపల్లి,ఎర్రం రమేష్,శ్రీరామ్ రమేష్,మురళీధర్ గుప్తా గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్‌లో 2వ నూతన ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభించనున్న ది ఇండియన్ గ్యారేజ్ కోలి

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి )-** భారతదేశంలోని ప్రముఖ స్వదేశీ ఫాస్ట్-ఫ్యాషన్ బ్రాండ్ అయిన లిది ఇండియన్ గ్యారేజ్ కో.లి ఎంతగానో ఎదురుచూస్తున్న ( టి ఐ జి సీ) హైదరాబాద్‌లో రెండవ కొత్త ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌ను ఎఫ్ బి ఓ ఏస్ఫిబ్రవరి 15, 2025న శరత్ సిటీ మాల్‌లో ప్రారంభించనుంది. మొదటి స్టోర్ డిసెంబర్ 7, 2024న వనస్థలిపురంలో 2,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభించబడింది. శరత్ సిటీ మాల్‌లో 3,746 చదరపు అడుగుల స్టోర్ ప్రారంభించిన తర్వాత, ఈ అదనంగా హైదరాబాద్‌లో బ్రాండ్ ఉనికిని బలోపేతం చేస్తుంది. రెండు స్టోర్‌లు ది ఇండియన్ గ్యారేజ్ కో యొక్క విస్తృత ఆఫ్‌లైన్ విస్తరణ వ్యూహంలో భాగం, ఇందులో వృద్ధికి మద్దతు ఇవ్వడానికి 20% బడ్జెట్ కేటాయింపు ఉంటుంది. భారతదేశం అంతటా 100 స్టోర్‌లను కలిగి ఉండాలనే లక్ష్యంతో, రాబోయే 3 నుండి 5 సంవత్సరాలలో యువ ఫ్యాషన్ వ్యవస్థాపకులకు సాధికారత కల్పించేటప్పుడు, ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌లు (%జుదీూ%లు) మొత్తం ఆదాయంలో 30% దోహదపడేలా బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుంది. ది ఇండియన్ గ్యారేజ్ కో. వ్యవస్థాపకుడు %డ% సీఈవో అనంత్ టాంటెడ్‌లి ఈ ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ, “ ఉత్సాహభరితమైన హైదరాబాద్ నగరానికి ది ఇండియన్ గ్యారేజ్ కో. యొక్క విలక్షణమైన ఫ్యాషన్, ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత మిశ్రమాన్ని పరిచయం చేయడానికి మేము ఆనందంగా ఉన్నాము. మా సిగ్నేచర్ స్టైల్ ప్రపంచ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యంలో ఈ ప్రారంభం ఒక కీలక మైలురాయిని సూచిస్తుంది. లీనమయ్యే షాపింగ్ అనుభూతిని సృష్టించడం ద్వారా, ఫ్యాషన్ యొక్క మా ప్రత్యేక దృష్టిని మరింత మంది కస్టమర్లకు తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. భారతదేశం అంతటా మా ఆఫ్‌లైన్ ఉనికిని విస్తరిస్తూనే, ఫ్యాషన్ రిటైల్ ల్యాండ్‌స్కేప్‌ను




పునర్నిర్మించడానికి మరియు అంతర్జాతీయ మార్కెట్లలో మా భవిష్యత్ వృద్ధికి మార్గం సుగమం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము” అని అన్నారు.రెండవ స్టోర్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి, కస్టమర్లు ప్రత్యేకమైన ఇన్-స్టోర్ కలెక్షన్లు, ఉత్తేజకరమైన ప్రారంభ ఆఫర్లు ఆస్వాదించవచ్చు ప్రత్యేకంగా మొదటి 100 మంది కస్టమర్లకు ?1000 విలువైన ఉచిత షాపింగ్ లభిస్తుంది. ఈ వేడుకలు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి మరియు స్టోర్ వద్ద ప్రారంభం రోజున ఉదయం 10.30 గంటలకు క్యూ మొదలవుతుంది - ముందుగానే క్యూ ప్రారంభం అవుతుంది. అంతేకాకుండా, ది ఇండియన్ గ్యారేజ్ కో. ఈ సీజన్‌లో అతిపెద్ద వైరల్ ఫ్యాషన్ సేల్ ఈవెంట్‌ను ఫిబ్రవరి 15 మరియు 16 తేదీలలో నిర్వహిస్తోంది: ది ఫ్యాషన్ ఫ్రెంజీ సేల్! బ్రాండ్ అద్భుతమైన 48 గంటల మెగా సేల్‌ను తీసుకువస్తుంది. ఇక్కడ ప్రతిదీ ?799/- కంటే తక్కువ ధరకు లభిస్తుంది. వినియోగదారులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ట్రెండీ కలెక్షన్‌లతో సహా 1500o కంటే ఎక్కువ ుస్ట్రీట్‌వేర్, రిసార్ట్ వేర్, కొరియన్ కలెక్షన్, బోహేమియన్ కలెక్షన్ శైలులను అన్వేషించవచ్చు. ఈ ఉత్పత్తులు దాని అధికారిక వెబ్‌సైట్ %ు×+జ.అఅ% ద్వారా ఆన్‌లైన్‌లో అలాగే మింత్రా, అజియో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, స్నాప్‌డీల్ మరియు యూఏఈ నూన్ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ బ్రాండ్ భారతదేశం అంతటా సుమారు 100o ఫ్యాషన్ ఫ్యాక్టరీ స్టోర్‌లలో కూడా అందుబాటులో ఉంది.

# మున్నూరు కాపు నాయకుల ముందస్తు అరెస్టు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు






**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన తలపెట్టిన ముఖ్యమంత్రి నివాసా ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన విభాగం అద్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు ముఖ్య నాయకులు ముందస్తు అరెస్టు చేసి పేట్ %బాశ్రీఎఎజూఉఎం% పోలీస్ స్టేషన్ కు తరలించారు.కుల గణన లో మున్నూరుకాపు లను తక్కువ చూపించి మున్నూరుకాపు లను రాజకీయంగా దెబ్బతీస్తున్నారు. 5000 కోట్లతో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి మున్నూరుకాపు లకు మంత్రి పదవి ఇవ్వాలి, 42% రిజర్వేషన్లు పెంచాలి. సర్పంచ్ ఎంపిటిసి జడ్పీటిసి స్థానాలు బిసి లకు మున్నూరుకాపు లకు ఎక్కువ స్థానాల్లో కేటాయించాలని మున్నూరుకాపు సమస్యలను తీర్చక పోతే ఫిబ్రవరి 12 న సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడి చేస్తాం, అప్పుడు కూడా స్పందించక పోతే అడుగడుగునా మంత్రులను జిల్లాలో తిరగనివ్వం స్థానిక సంస్థల ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీని బోంద పెడుతం. బారి మూల్యం భరించక తప్పదు. బహిరంగ సవాల్ దమ్ముంటే బిసిలు మున్నూరుకాపు ల సమస్యలు తీర్చాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అద్యక్షులు మామిళ శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి , ప్రచార కార్యదర్శి సాయిని శ్రీనివాస్ , ముకుంద రావు , తాటీ రవి కుమార్ , ప్రసాద్ నాయుడు నారాయణ తదితరుల పాల్గోన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను కచ్చితంగా అమలు చేసి తీరుతాం పార్లమెంట్‌లో పెట్టి ఆమోదింపజేస్తాం

■ **సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అసెంబ్లీలో ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించి, పార్లమెంట్లో పెట్టిస్తాము. మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేస్తాం. కలసి వచ్చే రాజకీయ పార్టీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి ప్రతినిధి బృందం వెళుతుంది. ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలుస్తాం, విజ్ఞప్తి చేస్తాం, పార్లమెంట్లో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించేందుకు



దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగడతాం జనాభా వివరాల నమోదుకు మరోసారి అవకాశం.. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు. మూడు పద్ధతుల్లో ఇప్పటివరకు నమోదు చేసుకొని వారికి అవకాశం కల్పిస్తున్నాం, రాష్ట్రంలో కుల గణన విజయవంతం అయితే దేశమంతా చేయాల్సి వస్తుంది అనుకునేవారు రీ సర్వే కోరుతున్నారు బీసీల దశాబ్దాల కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వంతో రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కలిసి రావాలి

## ఆర్‌టిఏ మెంబర్‌గా భీమిడి జైపాల్ రెడ్డి నియామకం



శామీర్‌పేట, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టి ఏ) మెంబర్ గా భీమిడి జైపాల్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. బుధవారం రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో భీమిడి జైపాల్ రెడ్డి నివాసానికి విచ్చేసి నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీఏ మెంబర్ గా తనను నియమించినందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు రావు, కూన శ్రీశైలం గౌడ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, బండి రమేష్, మందుముల పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్కాజిగిరి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆకస్మిక మృతి





అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 12 : మల్కాజ్గిరి సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు అకస్మాత్తుగా మరణించారు. మంగళవారం వరకు అనగా సాయంత్రం వరకు అందరితో కలగలుపుగా ఉండి మరణ వార్త విని మల్కాజ్గిరి సర్కిల్ సానిటేషన్ కార్మికులు దిగ్భ్రాంతి చెందారు అల్వాల్ సర్కిల్ టి ఆర్ కె ఎన్క్లేవ్ లో ఉన్న ఇంటికి తండోప తండాలుగా తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ లక్ష్మీకాంతరెడ్డి సతీష్ కుమార్ ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల ఘనంగా నివాళు లర్పించారు

## ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లిని దర్శించుకున్న నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఈరోజు ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ తల్లిని కొలిచారు

## స్టేట్ బాక్సింగ్‌లో గురుకుల విద్యార్థిని వర్షితకు బంగారు పతకం

- వర్షితను ఘనంగా సన్మానించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇశ్రత్
- అధ్యాపకులు, తోటి విద్యార్థుల హర్షం





శామీర్‌పేట, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్.వర్షిత సీనియర్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో బంగారు పతకంతో పాటు బెస్ట్ బాక్సర్ అవార్డును కైవసం చేసుకుంది. బుధవారం జగ్గిరిగుట్ట శామీర్‌పేట మహిళా గురుకుల కళాశాలలో ఎస్.వర్షితను కళాశాల ప్రిన్సిపల్ డా. ఇశ్రత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హైమవతి మాట్లాడుతూ మిగితా విద్యార్థులు కూడా చదువుతో పాటు ఆటల్లో రాణించాలని తెలియ చేసారు. తమ తోటి విద్యార్థిని బంగారు పతకం సాధించడం పట్ల కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఇశ్రత్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డా.వి.స్రవంతి, ఫిజికల్ డైరెక్టర్ హైమవతి, హౌస్ మాస్టర్ అనుపమ, కల్చరల్ కోఆర్డినేటర్ జి.ధనవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్‌ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్ మాజీ కార్పొరేటర్లు



కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సుజై కమర్షియల్ కాంప్లెక్స్ డిమార్ట్ పక్క పవన్ కుమార్ కంటిమహంతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్. ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రఘువేంద్ర రావు, కోలన్ వీరేందర్ రెడ్డి, ఆగం పాండు గారితో కలిసి ప్రారంభించారు.అనంతరం హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు, పి.రాంబాబు, సిహెచ్ లింగయ్య, యువ నాయకులు బాలు హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యజమానులు పవన్ కుమార్ కంటిమహంతి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అర్చకునిపై దాడిని తీవ్రంగా ఖండించిన బైండ్ల భవనీయ సంఘం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి): చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సియాన్ రంగరాజన్ పై జరిగిన దాడిని బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్ లు ఖండించారు. బుధవారం అర్చకులు రంగరాజన్ ను కలిసి సంగభవం తెలిపారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మత గురువులు ఆధ్యాత్మిక బోధనలు అందించేవారని, దేశ క్షేమం, ప్రజల క్షేమం కోరుకొనే పూజారి అనీ, మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి దుర్మార్గతకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై, వ్యక్తులపై కొన్ని అంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖ%ి%డిస్తున్నట్లు తెలిపారు. అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని పిలుపునిచ్చారు. రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని, వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని, దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంద్రపల్లి సంజీవ, నల్లగొండ జిల్లా నాయకులు పులి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు సౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

కొత్తగూడెం ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి: సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ఈ నెల 22,23 తేదీల్లో జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల నిర్వహణపై బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు కార్పొరేట్ ఏరియా ఈఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిఎం కవితా నాయుడు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుంది అని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతాయని, కావున ఈ అథ్లెటిక్స్ ( మహిళా %డ% పురుషుల) పోటీల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా ఈ%డ%ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో పాల్గొనే 10 బొగ్గు సంస్థల అథ్లెటిక్ క్రీడాకారులు పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసి ఈ అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల..

## ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్







**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే శ్రీ వివేకానంద గారు ఈ రోజు తన నివాసంలో తనను కలవడానికి వచ్చిన ప్రజలను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వివేకానంద ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా నీటి సరఫరా,నూతన సీసీ రోడ్లు, విద్యుత్, ఆరోగ్య పరిరక్షణ, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలపై ప్రజలు ఆయనతో మాట్లాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యం. నాపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను" అని చెప్పారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు.అనంతరం నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, అభిమానులు, తమ ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకు ఇతర ప్రత్యేక కార్యక్రమాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రాలు అందజేశారు

## టియుసిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా నాయకులు నూపా భాస్కర్

**ములకలపల్లి ఫిబ్రవరి 13 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో ముఖమామిడి గ్రామంలో ఈనెల 16వ తారీఖున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహా సభను జయప్రదం చెయ్యాలని జిల్లా నాయకులు నూపా భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది. ఫిబ్రవరి 16న కొత్తగూడెం ఉర్దూ పక్షన్ హాల్ లో జరిగే సభను విజయవంతం చేయాలని మూకమామిడి గ్రామంలో టియుసిఐ ఆధ్వర్యంలో హమాలి కార్మికులతో కరపత్రాలు కరపత్రాల ప్రచారం చేయడం జరిగింది. ఈసందర్భంగా నూపా భాస్కర్ మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల సవాళ్లను టి యు సి ఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమిస్తుందని, అదేవిధంగా జిల్లాలో మున్సిపల్, విద్యుత్, గ్రామపంచాయతీ, హమాలీ, మోటర్, అంగన్వాడి, ఆశ, మిడ్ డై మిల్స్, కె జి బి వి తదితర రంగాల కార్మికులకు సమస్యల కోసం నిరంతరం టియుసిఐ తమ వంతు బాధ్యతగా పోరాడుతుందన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి, కార్మిక హక్కులపై దాడి చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి పాయం ముత్తయ్య, కార్మిక సంఘం నాయకులు పీ నాగేశ్వరావు, గట్టిగొర్ల ఐలయ్య, బిక్షం, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట శివాలయం 24వ శివ మహా పడిపూజ

## కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని ఇందిరానగర్(ఏ) పోచమ్మ తల్లి 9వ వార్షికోత్సవం, నల్లగుట్ట శివాలయంలో 24వ శివ మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నల్లగుట్ట శివాలయంలో శివాధారణ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.. సుమారు 50 మంది శివ స్వాములు నల్లగుట్ట శివాలయం నుండి శ్రీశైలం వరకు కాలినడకన పాదయాత్రగా వెళ్ళడం చాలా సంతోషంగా ఉందన్నారు. శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని కాలినడకన శ్రీశైలం బయలుదేరడం మంచి శుభపరిణామం అన్నారు.. ఈ కార్యక్రమంలో కృష్ణ,యాదగిరి, రమేష్,నారాయణ,మహేష్,సుధాకర్, దూదిమెట్ల సోమేష్ యాదవ్, యాదిలాల్,పెంటయ్య,కృష్ణారెడ్డి,సురేష్ రెడ్డి,శివ స్వాములు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు గ్యారంటీ

### ■ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి





**కీసర, ఫిబ్రవరి12,(నవభూమి న్యూస్):** ప్రతి నిరుపేదలకు ఇళ్లు ఉండాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో భాగంగా అర్హులకు ఇళ్ళను అందించడమే కాకుండా మౌళిక వసతులను కల్పిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కీసర మండలంలోని కీసర, చీర్యాల గ్రామాలలో అర్హులైన 71 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేసే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల కాలనీలలో మంచినీటి సదుపాయాలు, మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, ప్రస్తుతం ఎకరాకు రూ. 6000 చొప్పున రైతు భరోసా అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ, ఎవరు కార్డు రాలేదని బెంగ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతకు ముందుగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ శర్మ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించినారు. ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాల కు సుమారు 6 లక్షల మంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. భక్తుల కోసం 350 ఆర్టీసీ బస్సులు, బస్ స్టాప్ నుండి గుట్ట పైకి 8 ఉచిత బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. 40 మంది అధికారుల పర్యవేక్షణలో 1800 మంది పోలీసులతో గట్టి బందోబస్తు, పార్కింగ్, మంచినీటి సదుపాయాలు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలను ఏర్పాట్లు చేయాలన్నారు

## కాలేజీలో ప్రెషర్ తట్టుకో లేక ఎంపీసీ విద్యార్థి పూజిత ఆత్మహత్య

### ■ అర్థం లేని సమాధానాలు ఇస్తున్న కాలేజీ యాజమాన్యాలు




**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** కార్పోరేట్ కళాశాలల చదువు విద్యార్థుల పాలీట శాపంగా మారుతుంది.. కళాశాలలో పెట్టే వత్తడిని తట్టుకోలేక జూనియర్ కళాశాల విద్యార్థులు తనువు చాలిస్తున్న ఈ కార్పోరేట్ కళాశాలలకు కనికరం లేదు. గడిచిన సంవత్సర కాలంగా బాచుపల్లి పియస్ పరిదిలోనే నల్గురు విద్యార్థినులు సూసైడ్ చేసుకున్నారంటే ఈ కార్పోరేట్ కళాశాలల వత్తిడి పిల్లలపై ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు..

బాచుపల్లి పియస్ పరిదిలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ .2 ఇయర్ చదివే పూజిత(18) కళాశాల హస్టల్ రూంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది..విద్యార్థిని బాడీని మొదట బాచుపల్లి లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి, మృతిచెందిందని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థిని పేరేంట్స్‌కి ఫోన్ చేసి మీ పాప బాత్రూంలో జారిపడిందని మీరు గాంధీ హస్పిటల్‌కి వెళ్లాలని సమాచారం ఇచ్చారు..అనంతరం తల్లికి ఫోన్ చేసిన కళాశాల సిబ్బంది మీ పాప ఉరేసుకుందని సంబంధం లేని మాటలు చెప్పారని తల్లిదండ్రులు వాపోయారు..తమ పాప పూజిత మృతికి కళాశాల యాజమాన్యమే భాధ్యత వాహించాలని కళాశాల ముందు విద్యార్థి సంఘాల నేతలతో బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు..పోలీసులు సమస్యను సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు..పూజిత(18) విద్యార్థిని రూంలో సూసైడ్ నోట్ లు లభించాయని వాటి ప్రకారం,పేరేంట్స్ ఇచ్చే పిర్యాదుతో కేసు నమోదు చేస్తామన్నారు

## మున్నార్ కాపు నాయకులను ముందస్తు అరెస్టు చేసిన జీడిమెట్ల పోలీసులు




**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)-** నియోజక వర్గ మున్నూరు కాపు నాయకులను మా కోరికలను వ్యక్తపరచు కొనుటకు సిఎం ఇంటి ని ముట్టడి చేయాలని మా రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు ముందస్తుగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కుత్బుల్లాపూర్ మున్నూరు కాపు నియోజకవర్గ ము లోని చింతల్ కమిటీ సభ్యులను టి ఐ సి సి కాలనీ నాయకులను షాపూర్ నగర్ జీడిమెట్ల చింతల్ నాయకులను ముందస్తుగా పోలీస్ జీడిమెట్ల వారు అరెస్టు చేసి నారు మా న్యాయపరమైన సంఖ్యాపరమైన హక్కులను ఈ విధంగా అరెస్టుల ద్వారా అణచివేయలేరు మాకు ఇస్తానన్న వి మా సంఖ్య కు సరిపడా రిజర్వేషన్స్ రాజకీయంగా హార్దికంగా మాకు ఇస్తానన్నయన్నీ ఇవ్వవలసినదిగా కోరుచున్నాము మేమంతా ఐక్యంగా మా హక్కుల గురించి పోరాటం చేయడానికి మా మున్నూరు కా పటేల్సు ముక్త కంఠంతో ఐక్యమత్యంగా కోరుచున్నాము ఇట్లు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కమిటీ సభ్యులు అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ

## జీడిమెట్ల డివిజన్, ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 128 చింతల్ డివిజన్,131 కుత్బుల్లాపూర్ డివిజన్,132 జీడిమెట్ల డివిజన్, ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జూలూరి విజయకుమార్ గుప్త కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ ని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రతాప్ ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజు గుప్తా, కోశాధికారి ఇల్లందు కృష్ణ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు గోపారపు శ్రీనివాస్, జూలూరి వీరేందర్ గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, గౌరవ అధ్యక్షులు గోపారపు మురళి గుప్తా, గౌరవ సలహాదారులు శివశంకర్ గుప్తా, సంయుక్త కార్యదర్శి సిద్ధిరాములు, సభ్యులు రాజయ్య భద్రయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నియోజక వర్గం పరిధిలో ఇందిరా నగర్‌లో అమ్మవారి వార్షికోత్సవం

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో ఇందిరా నగర్ లో అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు బస్తీ వాసులు రమేష్ నర్సింహ, బద్రి కుమార్ భాను ప్రభాకర్ అశోక్ సుధాకర్ కృష్ణ వీరభద్ర యాదగిరి తదితర నాయకులు



## విద్యార్థులకు జ్ఞానంతో పాటు
# సంస్కారాన్ని అందిస్తేనే ఆ విద్యకు సార్థకత

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ
- త్రివేణి హైస్కూల్ 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు
- సాంకేతిక రంగ అభివృద్ధిని స్వాగతిస్తూనే, అందులో దాగివున్న మంచి, చెడులను గుర్తించాలి
- సంస్కారంతో కూడిన విద్యను అభ్యసిస్తేనే సమాజంలో పేరు ప్రతిష్టలు
- విద్యార్థులు సమయం విలువను గుర్తించి గమ్యానికి చేరుకోవాలి
- జీవితంలో విజయం సాధించాలనే ఆలోచనతో ముందుకెళ్తేనే లక్ష్యాన్ని చేరుకోగలరు








**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులకు జ్ఞానంతో పాటు సంస్కారాన్ని అందిస్తేనే ఆ విద్యకు సార్థకత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. మంగళవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని ఎస్.యం.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన త్రివేణి హైస్కూల్ 17వ, వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుల్లో డిగ్రీలు పొందడం ద్వారా సమాజంలో విద్యావంతులుగా మాత్రమే గుర్తింపు పొందగలుగుతారన్నారు. అదే సంస్కారంతో కూడిన విద్యను అభ్యసిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగానే కాకుండా పేరు ప్రతిష్టలు గడించే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. విద్య అనేది మనిషికి కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుందన్నారు. నేడు రాకెట్ వేగంతో సాంకేతిక రంగం దూసుకెళ్తుండడం తో సమాజం ఎంతో మురిసిపోతుందని, కానీ దాని నుండి సంభవిస్తున్న దుష్పరిణామాలను మాత్రం పసిగట్టక పోవడం విచారకరమన్నారు. సాంకేతిక రంగ అభివృద్ధిని స్వాగతిస్తూనే, అందులో దాగివున్న మంచి, చెడులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు సమయం విలువను గుర్తించి పొదుపుగా దానిని వినియోగిస్తూ గమ్యానికి చేరుకోవాలన్నారు. చదువుతో డబ్బులు సంపాదించాలనో, ఇతరులను అనుకరించాలనో అనే ఆలోచనలతో కాకుండా, జీవితంలో విజయం సాధించాలనే ఆలోచనతో ముందుకెళ్తేనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని విరాహత్ అలీ సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హిస్టరీ ప్రొఫెసర్ శ్రీనివాస్, మండల విద్యాధికారి గురువా రావు, పాఠశాల చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల అణిచివేతకై మనువాదుల కుట్ర

- లింగాల రవికుమార్ ఆరోపణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** ఇటీవల తెలంగాణ శాసనసభలో జరిగిన అసంబద్ధమైన ఎస్సీ వర్గీకరణను ఏకపక్షంగా ఆమోదించడం అత్యంత బాధాకరం. మాల, మాల ఉపకులాలకు 5 శాతం ఇవ్వడం మాలల అభివృద్ధిని అడ్డుకోవడమే, అసెంబ్లీలో మాల ప్రజాప్రతినిధులు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని వివరిస్తూ అసెంబ్లీలో మాట్లాడే అవకాశాలను ఉపయోగించుకోకపోవడం విచారకరం. వివిధ రాజకీయ పార్టీలు వివిధ కులాలు మాలలు అభివృద్ధి చెందారని మాదిగలు అభివృద్ధి చెందకపోవడానికి మాలలే కారణమని అసత్యాలు ప్రచారం చేస్తుంటే వాస్తవ పరిస్థితులను అసెంబ్లీ వేదికగా సమగ్రంగా వివరించి వాకౌట్ చేస్తే పెద్ద ఎత్తున అన్ని వర్గాలలో చర్చ జరిగి మన పై జరుగుతున్న అపవాదును తొలగించుకునే అవకాశం ఉండేది. మాలల సింహగర్జన ద్వారా స్వచ్ఛందంగా తరలివచ్చిన మాలలు సభ విజయవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యే వివేక్, నాగరాజు మాల సామాజిక వర్గానికి సంబంధించిన వివిధ సంఘాల గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు మాలల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరవేశారు. నేను సైతం నా వంతుగా ఎంతో కృషి చేశాను. కానీ వర్గీకరణ జరిగిన తీరు అసెంబ్లీలో జరిగిన పరిణామాలు మాలల యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాయి. గతంలో చంద్రబాబు చేసిన వర్గీకరణ కంటే నేడు జరిగిన వర్గీకరణ మాలలను మరింత అణచివేసే కుట్రగా భావించవచ్చు. మాలలు ప్రజా స్వామ్యయుతంగా రాజ్యాంగబద్ధంగా అన్ని కులాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. కానీ మందా కృష్ణ మాదిగ మాలల పట్ల తీవ్రమైన వ్యతిరేకభావనతో, కుట్ర పూరితంగా బిజెపి మనువాద మతోన్మాదుల సహకారంతో విషం కక్కుతూ అసత్యాలను ప్రచారం చేస్తున్నాడు. దళిత కులాల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని, రాజ్యాధికారాన్ని సాధించకుండా అడ్డుకుంటున్నాడు.

వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధంగా మాలల హక్కులు కాపాడే దానికోసం, మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించేందుకు ముందుకు వచ్చి మాల సంఘాల నేతలను ప్రజాస్వామ్యవాదులను కలుపుకుని ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాలలోని ప్రతి కులం, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. అదేవిధంగా భారతీయ కుల వ్యవస్థలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణచి వేయబడిన ప్రతి కులాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దేనని స్పష్టం చేస్తున్నాను. ప్రభుత్వాలు న్యాయబద్ధంగా వ్యవహరించకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు

## భూగర్భ జల శాఖ ల్యాబ్‌ను సందర్శించిన బేబీమూన్ విద్యార్థులు

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 12:** ఖమ్మం నగరంలోని బేబిమూన్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం భూగర్భజల శాఖ ల్యాబ్ ను సందర్శించారు. భూగర్భ జల స్థాయి, నీటి సాంద్రతను నీటిలోని లవణాల స్థాయిని, ఫ్లోరిన్, పి హెచ్ విలువలు పలు అంశాలను ల్యాబ్ లో ఏ విధంగా పరీక్షిస్తారు ఏ విధంగా వాటిని విశ్లేషిస్తారు అనే విషయాన్ని అక్కడి సైంటిస్టులను అడిగి 9వ తరగతి విద్యార్థులు నేర్చుకోవడం జరిగినది. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ అధికారులు విద్యార్థులకు భూగర్భ జల సంరక్షణ, కాలుష్యం వాటి నివారణ వంటి అంశాలపై చక్కటి..వివరణను విద్యార్థులు అవగాహన చేసుకున్నారని స్కూలు యాజమాన్యం పేర్కొంది.

## సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఆలయాల పాత్ర ఎంతో ముఖ్యం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్-%ూా%, నిర్వహించిన పోచమ్మ దేవాలయం 9వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఆలయాల పాత్ర ఎంతో ముఖ్యమైనది అని పేర్కొన్నారు. భక్తుల శ్రద్ధా భక్తులతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆలయ మహిమాన్వితతను ప్రతిబింబిస్తోందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, 127 డివిజన్ అధ్యక్షులు అరువ శంకరయ్య, బసవరాజు, చిన్న చౌదరి, మహేష్, సంక్షేమ సంఘం నాయకులు బద్రి, రమేష్, శ్రీనివాస్, కుమార్, భాను, సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** రాజీవ్ గాంధీ నగర్, నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్, చిన్న చౌదరి, బద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు

### భూకబ్జాదారులకు అడ్డాగా సర్వేనెంబర్ 191లో

# యథేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమణ

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- అనుమతి లేని నిర్మాణాలను పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- కోట్ల రూపాయల ప్రజాధనం స్వాహా
- జీవో 59,58 అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు 8 వందల గజాల ప్రభుత్వం భూమి కబ్జా, నిర్మాణాలు
- బాచ్ పల్లి రెవెన్యూ అధికారులు కన్నేసి చూడాలా?
- సైదప్ప కాలని దుర్గ గుడి ముందు భూకబ్జాలు, నిర్మాణాలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి మండల రెవెన్యూ పరిధిలోని నిజాంపేట సర్వే నెంబర్ 191 లో ప్రభుత్వ భూములను కబ్జాదారులు యదేచ్ఛగా కబ్జా చేసుకొని అక్రమ కట్టడాలను నిర్మిస్తూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు వరంగా అందించిన జీవో 58,59 వర దర్జాగా హక్కులు పొందుతుంటే స్థానిక రెవిన్యూ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణ లోపంతో కోట్లాది రూపాయల ప్రజాధనం కబ్జాదారుల చేతుల్లోకి పోతుందని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు. నిజాంపేట గ్రామంలోని 191 సర్వే నెంబర్ మరియు డబుల్ బెడ్ రూమ్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో క్షేత్రస్థాయి పర్యటన చేసిన చేసిన సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ స్థానిక రెవిన్యూ శాఖ నుండి మున్సిపల్ కార్పొరేషన్ కు కేటాయించిన మార్కెట్ యార్డ్ స్థలం బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ డంప్ యార్డ్ గా మారిందని, లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి చుట్టూ కాంపౌండ్ వేయించినప్పటికిని పర్యవేక్షణ లోపం వల్ల కాంపౌండ్ ఉంచిన రేకులను కూడా కబ్జాదారులకు అడ్డం వస్తుందని తొలగించి వేస్ట్ మెటీరియల్ డంపు చేయడం జరుగుతుందని కబ్జాకు అనుగుణంగా మధ్యలో నుండి దారి ఏర్పరచుకొని లోపల రూమ్లను కూడా నిర్మించడం జరిగిందని సిసి కెమెరాలు పర్యవేక్షణలో ఉండవలసిన ప్రాంతం ఈ విధంగా అప్పనంగా ప్రజా ఆస్తులను ప్రభుత్వ భూములను దోచిపెడుతున్న తీరు అత్యంత జుగత్సాకరంగా ఉందని. వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, అదేవిధంగా 191 సర్వే నెంబర్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన 58, 59 జీవోని అడ్డం పెట్టుకొని కొందరు బిఆర్ఎస్ నాయకులు 200 ల గజాలను రెగ్యులర్ అయితే దాదాపు 600 నుండి 800 వందల గజాల వరకు కబ్జా చేసి దర్జాగా అనుభవిస్తున్నారని కబ్జా చేసినటువంటి స్థలాలను పేదలకు చెందాల్సిన వెసులుబాటును తమకు అనుకూలంగా మార్చుకుని కబ్జాలు విరివిగా చేస్తున్నారని వాటి మీద దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సైదప్ప కాలనీ దుర్గమ్మ గుడి ముందు ఇప్పటికీ కొంతమంది నాయకులు ప్లాట్లు వేసుకుని ఇల్లు కట్టుకుంటున్న రెవిన్యూ సిబ్బంది చోద్యం చూసుకుంటూ ఉంటున్నారని. ఈ నిర్లక్ష్య వైఖరి ఈ విధంగా కొనసాగితే బాచుపల్లి మండలంలో ప్రభుత్వ భూములు అన్ని కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని వెంటనే 191 సర్వే నెంబర్ స్కెచ్ ప్లాన్ తీసుకొని ఆక్రమిత కట్టడాలను మార్పు చేయాలని అదేవిధంగా ప్రస్తుతం కొనసాగుతున్న కబ్జాలను కూల్చివేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ అని బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, వెంకటేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి, నరేష్ గుప్తా, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు









### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రోహిబిటెడ్

# సమస్య పరిష్కరించాలని వినతి పత్రం

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోనిమహాదేవపురం వెంచర్ వారు 30 నుంచి అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్ పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు



# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గారూ.. పరికి చెరువును పరిరక్షించండి

## సిపిఐ నియోకవర్గ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 12: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం శాసనసభ్యులు కె పి వివేకానంద నిన్న నిజాంపేట్ పరిధిలోని తుర్క చెరువు,శ్రీరామ్ కుంట చెరువును సందర్శించి ఆ చెరువులను కాపాడాలని అధికారులను, స్థానిక నాయకులను కోరాడన్ని సిపిఐ గా ధన్యవాదములు తెలియచేస్తున్నామని అదే విదంగా నియోజకవర్గం పరిధిలోని ఇతర చెరువులను కుడా కాపాడాలని అధికారులను అదేశించాలని కోరారు. ముఖ్యంగా, గాజులరామారం పరిధిలో 65 ఎకరాలో విస్తరించిన పరికి చెరువు గత బి ఆర్ ఎస్ హయాంలో సగం కబ్జా కాగా నేడు మిగిలి ఉన్న సగం కూడా కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని శాసనసభ్యులుగా పరికించి చెరువును కూడా రక్షించే బాధ్యత మీ పై ఉందని వెంటనే పరికించి చెరువును సందర్శించి పరిరక్షించడానికి పనిచెయ్యాలని నేడు షాపురం నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది.హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికి చెరువును సందర్శించి అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా కబ్జాలను ఆపుతామని, చెరువును కాపాడుతామని, కబ్జాదారులను శిక్షిస్తామని చెప్పినప్పటికి కబ్జాదారులు ఎలాంటి భయంలేకుండా పట్టపగలే కబ్జాచేస్తున్నారని, ఆ ఫోటోలను హైడ్రా అధికారులకు పంపినప్పటికి ఎలాంటి చర్య తీసుకోకపోవడం అన్యాయమని,చెరువును కాపాడుకోవడానికి సిపిఐ నిత్యం పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ కార్యవర్గ సభ్యులు స్వామి,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ ,సిపిఐ నాయకులు జగన్నాధ పాల్గొన్నారు.

# న్యాయ కమిషన్ వేసి కేబినెట్‌లో చర్చిస్తాం: సీఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి-** షెడ్యూల్డు కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ కలిశారు.కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రీమీలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి, మిగతా వర్గీకరణ ప్రతిపాదనలను శాసనసభ ఇటీవల ఆమోదించిన విషయం తెలిసిందే.వాటిని మరోసారి పరిశీలించాలని కోరారు. అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ వివరించారు. దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని సీఎం పేర్కొన్నారు. వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణపై ఉన్న సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని మంద కృష్ణ మాదిగకు సీఎం సూచించా ఈ భేటీ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభ

# ఆదివాసి యువత విద్య, క్రీడలపై దృష్టి పెట్టాలి

**గుండాల ఫిబ్రవరి 11 నవభూమి:** గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి రామవరం గ్రామంను గుండాల సిఐ లోడిగ రవీందర్, గుండాల పోలీస్ స్టేషన్ సిబ్బంది బుధవారం సందర్శించి వారికి వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ ఆదివాసి యువత నక్సలిజానికి, అసాంఘిక శక్తులకి దూరంగా ఉండాలని, అభివృద్ధి దిశగా పయనించాలని అన్నారు. యువత విద్య వైపు తమ దృష్టిని మళ్ళించాలని, అప్పుడే ఆదివాసి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపినారు. అదేవిధంగా క్రీడలను తమ దైనందిక కార్యక్రమాలలో భాగంగా చేసుకోవాలని.

# ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ 5లో

# ఇయర్ ఆన్ ఇయర్ 34% ఆదాయ వృద్ధిని నివేదించింది



| Q3 FY25 | REVENUE | EBITDA | EBITDA Margin | PAT | PAT Margin | EPS |
|---|---|---|---|---|---|---|
| | ₹ 110.56 cr. | ₹ 06.89 cr. | 06.22 % | ₹ 2.81 cr. | 2.53 % | ₹ 1.82 |

nsolidated Financial Highlights: (₹ in Cr. except

| Performance Highlights | Q1 FY25 | Q2 FY25 | Q3 FY24 | Q3 FY25 | 9 Months FY24 | 9 Mont FY25 |
|---|---|---|---|---|---|---|
| REVENUE | 85.23 | 103.38 | 82.43 | **110.56** | 238.46 | 299.17 |
| EBITDA | 6.13 | 8.57 | 4.41 | **06.89** | 20.46 | 21.59 |
| PAT | 3.64 | 4.79 | 2.02 | **2.81** | 11.87 | 11.24 |
| EPS | 2.35 | 3.05 | 1.28 | **1.82** | 7.52 | 7.23 |

**ఖైరతాబాద్ జనవరి 12 (నవభూమి ప్రతినిధి)-** లిఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్-3 ఎఫ్ వే25 లో ఇయర్ ఆన్ ఇయర్ ( యూ ) 34% ఆదాయ వృద్ధిని నివేదించిందిలి భారతదేశంలో వినూత్న శీతలీకరణ పరిష్కారాల యొక్క ప్రదాత మరియు 50 కి పైగా రకాల శీతలీకరణ పరికరాల యొక్క ప్రముఖ తయారీదారు అయిన ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ఎన్ ఎస్ ఈ, ఐస్ మేక్డి సెంబర్ 31, 2024 25) తో ముగిసిన మూడవ త్రైమాసికానికి దాని ఆడిట్ చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బలమైన మార్కెట్ డిమాండ్ మరియు కార్యాచరణ సామర్థ్యాల కారణంగా కంపెనీ బలమైన ఆదాయ వృద్ధిని నివేదించింది.కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం %యో% 34% పెరిగి రూ. 110.56 కోట్లకు చేరుకుంది. %జుదీ×ుణూ్‌కా% 56% పెరిగి రూ. 06.89 కోట్లకు చేరుకుంది. పన్నుకు ముందు లాభం (%లాదీు%) రూ. 3.59 కోట్ల వద్ద ఉంది, మరియు నికర లాభం (%ూూు%) 39% మెరుగుపడి రూ.1.81 కోట్ల కు చేరుకుంది. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో, కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం 25% పెరిగి రూ. 299.17 కోట్ల కు చేరుకుంది. నికర లాభం రూ. 11.24 కోట్ల వద్ద ఉంది,



ఇది %యో% 5% స్వల్ప తగ్గుదలను ప్రతిబింబిస్తుంది.ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ యొక్క సిఎండి శ్రీ చంద్రకాంత్ పటేల్ మాట్లాడుతూ, %25లో మా బలమైన 34% వార్షిక ఆదాయ వృద్ధి అధిక-నాణ్యత శీతలీకరణ పరిష్కారాలను అందించడం మరియు మా మార్కెట్ కార్యకలాపాలను విస్తరించడం పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. పెరుగుతున్న కార్యాచరణ వ్యయాల కారణంగా లాభదాయకతలో కొన్ని అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ, స్థిరమైన పనితీరును పెంచడానికి మేము సామర్థ్య మెరుగుదలలు మరియు వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూనే ఉన్నాము. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 500 కోట్ల ను మరియు 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1,000 కోట్ల మా ఆదాయ లక్ష్యాలను చేరుకోవడానికి మాకు సహాయపడుతుంది. ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించడం, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం మరియు శీతలీకరణ విభాగంలో దాని నాయకత్వ స్థానాన్ని బలోపేతం చేయడానికి కొత్త మార్కెట్ అవకాశాలను అన్వేషించడంపై దృష్టి సారించింది. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో అధునాతన శీతలీకరణ మరియు కోల్డ్ చైన్ నిల్వ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్ తో, ఈ అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఐస్ మేక్ వ్యూహాత్మకంగా స్థానంలో ఉంది " అని అన్నారు

## హైదరాబాద్‌లో ఆర్‌కేఎం క్లబ్ కైట్ టోర్నమెంట్‌ను నిర్వహించింది

# హైదరాబాద్ జట్లు బెంగళూరు జట్టు








**ఖైరతాబాద్ జనవరి 12( నవభూమి ప్రతినిధి)-** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మైదానంలో జరిగిన రెండు రోజుల టోర్నమెంట్‌లో రెయిన్‌బో కైట్ క్లబ్ హైదరాబాద్ మరియు హైదరాబాద్ డెక్కన్ కైట్ క్లబ్‌లు బెంగళూరు ఇంటర్నేషనల్ కైట్ క్లబ్‌పై అద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించాయి.వృత్తిపరమైన గాలిపటాల యోధులు కాటన్ దారంతో తయారు చేసిన 6-కార్డ్ మంఝాను ఉపయోగించి తీవ్రమైన యుద్ధాల్లో పాల్గొంటున్నట్లు టౌమమెంట్ చూసింది, సంప్రదాయ కళ అయిన గాలిపటాలు ఎగురవేయడంలో నిజం ఉంది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, బరేలీ మాంఝా డైరెక్టర్ హిమాలయ షింఘల్, సురక్షితమైన గాలిపటాలు ఎగురవేయడానికి బలమైన న్యాయవాది, నైలాన్ థ్రెడ్‌ల ప్రమాదాలను నొక్కిచెప్పారు, ఇవి తీవ్రమైన ప్రమాదాలను కలిగి ఉన్నప్పటికీ విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి.ఈ క్లబ్‌లు గాలిపటాల ఎగురవేత యొక్క నిజమైన సారాంశాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నాయి. యువత ఆరుబయట అడుగు పెట్టేలా ప్రోత్సహించడం, ఈ పురాతన సంప్రదాయంలో పాల్గొనడం మరియు డిజిటల్ స్క్రీన్‌లకు మించిన ప్రపంచాన్ని అనుభవించడం మా లక్ష్యం" అని షింఘల్ అన్నారు.పర్యావరణ అనుకూలమైన గాలిపటాలు ఎగురవేయడానికి ఒక పుష్ ఈ టోర్నమెంట్ పర్యావరణ సురక్షితమైన మాంఝా రెయిన్‌బో కైట్ మాంఝా బరేలీని ప్రోత్సహించే ప్రయత్నాలను హైలైట్ చేసింది, ఇది సాంప్రదాయ పత్తి-ఆధారిత బరేలీ మంజాలో ప్రత్యేకత కలిగిన బరేలీ ఆధారిత వ్యాపారం ఆర్ కె ఎం తల్వార్ బ్రాండ్‌లో కీలక పాత్ర పోషించింది. మానవులకు, పక్షులకు మరియు పర్యావరణానికి ప్రమాదకరమని తెలిసిన చైనీస్, నైలాన్ మరియు ప్లాస్టిక్ థ్రెడ్‌ల వాడకాన్ని కంపెనీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.హిమాలయ షింఘాల్ బరేలీ నుండి వ్యాపారాన్ని నడుపుతుండగా, హైదరాబాద్‌లో ఐ టి ప్రొఫెషనల్ అయిన అతని సోదరుడు ఆకాష్ షింఘల్ నగరంలో గాలిపటం ఎగురవేయడం పట్ల మక్కువను పెంచుతూనే ఉన్నాడు, ఈ సంప్రదాయం భవిష్యత్ తరాలకు సజీవంగా ఉండేలా చూస్తుంది. ఇలాంటి టోర్నమెంట్‌లతో, సురక్షితమైన మరియు మరింత స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ, క్రీడల వారసత్వాన్ని గౌరవించే ఔత్సాహికులను ఒకచోట చేర్చి, పోటీ పతంగుల ఎగురవేతలో హైదరాబాద్ పునరుజ్జీవనం పొందుతోంది.రెయిన్‌బో కైట్ మంఝా గురించి: రెయిన్‌బో కైట్ మంఝా బరేలీ అనేది బరేలీ (ఉత్తరప్రదేశ్) ఆధారిత వ్యాపారం, ఇది అధిక-నాణ్యత గల బరేలీ మంఝా మరియు గాలిపటాలలో ప్రత్యేకత కలిగి ఉంది, ఇది ఆర్ కే. ఎం తల్వార్ బ్రాండ్ పేరుతో విక్రయించబడింది, రెయిన్‌బో కైట్‌లు మంఝా ( ఆర్ కే ఎం) బ్రాండ్ 2019లో ప్రారంభించబడింది మరియు రెయిన్‌బో కైట్ 3 హైదరాబాద్‌కు వ్యతిరేకంగా 2019లో చైనీస్ కైట్ క్లబ్‌కి వ్యతిరేకంగా 2లోన్, స్టిక్ట్ క్లబ్‌ను ఉపయోగిస్తున్నారు. మరియు ప్లాస్టిక్ థ్రెడ్‌లు మరియు కాటన్ థ్రెడ్-ఆధారిత బరేలీ మాంజాను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది, ఇది పర్యావరణానికి సులభంగా విరిగిపోయే మరియు సురక్షితమైనది. యజమాని హిమాలయ షింఘల్ బరేలీలో ఉండగా, అతని సోదరుడు హైదరాబాద్‌లో ఐటీ ప్రొఫెషనల్‌గా ఉన్న ఆకాశ్ షింఘల్ కుటుంబాన్ని నిలబెట్టుకుంటూనే ఉన్నాడు.క్రీడ పట్ల మక్కువ, ఈ తరాల-పాత సంప్రదాయం వృద్ధి చెందేలా చూస్తుంది

# విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి జీవిత ఖైదీ




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి జీవిత ఖైదీ విధించారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ సిక్ బస్తీలో సర్దార్ చంకోతి అలియాస్ కరణ్ సింగ్ ఒక హత్య కేసులో నిందితుడు గా ఉన్నాడు. అయితే ఆ హత్య కేసుల్లో నిందితుడుని 2023 జనవరిలో మాదాపూర్ ఎస్ ఓ టి కానిస్టేబుల్ రాజు నాయక్, విజయ్ లు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కరణ్ సింగ్ తన వద్ద ఉన్న తల్వార్ తో విధుల్లో ఉన్న పోలీసులపై కోపోద్రిక్తుడై దాడి కి పాల్పడ్డాడు. దీంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. నిందితుడికి శిక్ష పడేలా తగిన ఆధారాలను పోలీసులు కోర్టుకు సమర్పించారు. ఈ నేపద్యంలో మంగళవారం ఎల్ బి నగర్ 9వ అదనపు సషన్స్ కోర్టు న్యాయమూర్తి హరీష, కరణ్ సింగ్ కు జీవిత ఖైది శిక్ష విధించడంతో పాటు రూ.35 వేల జరిమానా విధించారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి బాలానగర్ ఏసిపి గంగారం, ప్రస్తుతం పని చేస్తున్న జగద్గిరిగుట్ట సిఐ నరసింహ, ఎస్సై సత్యం, ఏసిపి రైటర్ శివ, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసు లకు ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

# పాఠశాలలో డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి

**మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి**

**బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్పీ ట్రైనింగ్ కి హాజరైన డిఇఓ**

**డిజిటల్ బోధన తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** పాఠశాలలో డిజిటల్ బోర్డు ను తప్పక వినియోగించాలని మేడ్చల్ జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమారి అన్నారు. బుధవారం బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్పీ ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై మాట్లాడారు. పాఠశాలలో ఐఎఫ్పీ లను సమర్ధవంతంగా వినియోగించి, డిజిటల్ బోధన తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి, విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సుస్థిర స్మార్ట్ నగరాల అంతర్జాతీయ సదస్సులో

# టాప్ ఆనర్స్‌లో హైదరాబాద్ విద్యార్థి విజయం

- పేపర్ ప్రెజెంటేషన్ పోటీలో ప్రపంచవ్యాప్తంగా హాజరైన 296 మంది విద్యార్థులు
- అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన రాహుల్ కు మహీంద్రా విశ్వవిద్యాలయం అభినందనలు
- విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందించడం కోసం యూనివర్సిటీ అంకితభావంతో పనిచేస్తుంది



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12, (నవభూమి ప్రతినిధి) :** అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ భాగస్వామ్యంతో నిర్వహించిన సుస్థిర స్మార్ట్ నగరాల అంతర్జాతీయ సదస్సులో టాప్ ఆనర్స్ లో హైదరాబాద్ విద్యార్థి రాహుల్ సోడాదసి తన ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించారు. సివిల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక కార్యక్రమంలో ప్రసిద్ధి చెందిన పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల సస్టైన బుల్ స్మార్ట్ సిటీస్ కోసం.. సవాళ్లు, ఆవిష్కరణ లపై వార్షిక అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఫిబ్రవరి 7 నుండి 9 వరకు చండీఘర్ లోని నోవాటెల్ హోటల్ లో జరిగింది. ఈ సదస్సులో స్థిరమైన పట్టణాభివృద్ధి కి అత్యాధునిక పరిష్కారాలను చర్చించేందుకు ప్రపంచ నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు పలువురు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఈవెంట్ లో విభిన్నమైన సాంకేతిక ప్రదర్శనలు, పోస్టర్ సెషన్లు ప్రజెంట్ చేశారు. స్థిరమైన స్మార్ట్ సిటీలను నిర్మించడంలో కీలకమైన బహుముఖ సవాళ్లు, ఆవిష్కరణ లపై ఈ సమావేశం దృష్టి సారించింది. ప్రపంచవ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్న విద్యార్థి పేపర్ ప్రెజెంటేషన్ పోటీలో, మహీంద్రా విశ్వవిద్యాలయం కు చెందిన ఎం.టెక్ విద్యార్థి ఐన రాహుల్ సోడాదసి, ఐ-ట్రాకర్ ను ఉపయోగించి ద్విచక్ర వాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్లను అర్థం చేసుకోవడం అనే పేవర్ బెస్ట్ పేపర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ శామ్యూల్ పీటర్ పరిశోధక పండితుడు తో కలసి సహ రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ సలాది ఎస్.వి సుబ్బారావు మార్గనిర్దేశం లో చేశారు. మహీంద్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సలాది సుబ్బారావు, రాహుల్ తో పాటు శామ్యూల్ లు సాధించిన ఘనత పట్ల తన అభినందనలను తెలిపారు. ఈ అవార్డు మా విద్యార్థి యొక్క ప్రతిభ, అంకితభావం, వినూత్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నాడు. మహీంద్రా విశ్వవిద్యాలయం విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వాతావరణాన్ని పెంపొందించడానికి అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ ప్రపంచ వేదిక పై మా బృందాలు సాధించిన విజయం.. విద్యలో శ్రేష్టత, ఆవిష్కరణల పట్ల అసంచలమైన నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఈ సదస్సు లో రాహుల్ వంటి విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి, స్థిరమైన పట్టణాభివృద్ధి పై ప్రపంచ సంభాషణకు సహకరించడానికి విలువైన వేదికను అందించిందని స్పష్టం చేశారు

## చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు

# శ్రీమాన్ రంగ రాజన్‌పై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం

- వైష్ణవ వైఖానస బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మహబూబ్ నగర్ శాఖ వారి ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంగ రాజన్‌పై దాడిని ఖండిస్తూ నిరసన
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వైష్ణవ బ్రాహ్మణ సంక్షేమ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మణి మణి ఆనంద్ డిమాండ్







**ఖైరతాబాద్ జనవరి 12 (నవభూమి ప్రతినిధి)-** శ్రీ వైష్ణవ వైఖానస బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మహబుబ్ నగర శాఖ వారి ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంగ రాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో శ్రీ వైష్ణవ బ్రాహ్మణ సంక్షేమ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మణి మణి ఆనంద్ కూమారా చార్యుయులు నంది పాటి నర్సింహ్మాయ చార్యులు మాట్లాడుతు ఆలయాల్లో ఆర్చకులు గా పనిచేస్తున్నటువటి బ్రాహ్మణులపైన దాడులు చేస్తు ఆరాచాకాలు సృష్టిస్తు దుర్భాష లాడుతూ దాడులు చేయడం సరికాదు అన్నారు చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన ఆర్చకులు శ్రీమాన్ రంగ రాజన్ పై దాడి చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో అర్చకుల పైన దాడులు చేయకూడ కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని మరియు ప్రభుత్వాన్ని కొరూతూనాము ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పవన్ కూమారా చార్యులు రాచాల నరహరి చార్యులు నందిపాటి నర్సింహ్మాయ చార్యులు ప్రధాన కార్యదర్శులు మణి ఆనంద్ కూమారా చార్యులు కార్తికా చార్యులు రాము చార్యులు భరత్ కూమార్ చౌర్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత షురూ: బీఆర్ఎస్

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 12 :** 14 నెలల్లోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలైందని టిఆర్ఎస్ కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్తు బాలాజీ పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆదేశాల మేరకు బుధవారం ఏన్కూరులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమున్నర అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏది నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఒక్కరికి రాలేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పినప్పటికీ రాష్ట్రంలోని 50% రైతులకు కూడా రుణమాఫీ వర్తించలేదన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ఎక్కడ వేసిన గొంగలి అక్కడనే ఉన్నది అన్నచందంగా గ్రామాలన్నీ మారాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతు భరోసా ఏమైందని ఆయన ప్రశ్నించారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్నారు.